


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం


## Voice of the leader

క్రీస్తు బోధనలు సర్వజనులకు అనుసరణీయం. ఆ మార్గంలో పేదల పట్ల కరుణ కలిగి ఉందాం. జీసస్ దీవెనలు మీ అందరికీ లభించాలని కోరుకుంటున్నాను.



వాతావరణం 30° 32° 31° 30°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# నేను అందరివాడిని

## టిడిపితోనే సామాజిక న్యాయం

నేను అందరివాడిని. అందరికీ అండగా వుంటా. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పునర్నిర్మాణం చేస్తా అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి విజయనగరంలో జరిగిన భారీ సభలో చంద్రబాబు ప్రసంగించారు. సభకు భారీగా హాజరైన జనంతో విజయనగరమంతా కిక్కిరిసిపోయింది. మహిళలు, యువకులు చేసే హర్షధ్వానాలతో గజపతుల కోట పరిసరాలు ప్రతిధ్వనించిందాయి. చంద్రబాబు ప్రసంగాన్ని కొనసాగిస్తూ అసలైన సామాజిక న్యాయం టీడీపీ హయాంలోనే అమలు జరిగిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దటమే తన ధ్యేయమన్నారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు 2014 లోనే విజన్ రూపొందించినట్లు తెలిపారు. తాను అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలను నిలిపివేస్తానన్న దుష్ప్రచారాలు నమ్మవద్దని కోరారు. అన్ని పథకాలను కొనసాగించడంతో పాటు మరింత మెరుగ్గా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం 60 మంది సలహాదారులు నియమిస్తే వారిలో ఒక్కరూ ఉత్తరాంధ్రకు చెందిన వారు లేకపోవటం శోచనీయమన్నారు. ఉత్తరాంధ్రలో బీసీ వర్గాలపై సీఎం తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారి పెత్తనం కొనసాగటం సహించరాదన్నారు. టీడీపీ హయాంలో ఉత్తరాంధ్రలో బీసీ నాయకత్వానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. ప్రతి ఇంటిపైన తెలుగుదేశం జెండా ఎగరేలా మహిళలు, యువకులు కృషి చేయాలని, చేతిలో వున్న సెల్‌ఫోన్ నే ఆయుధంగా చేసుకొని వైసీపీ అక్రమాలను ప్రచారం చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్ కోసం జరిగేవని చంద్రబాబు చెప్పారు. ఒక్క విడాలపాలు అవకాశం ఇచ్చేంతగా వుంటే టీడీపీ అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్‌తో పాటు, భావితరాల భవితను సైతం ఉజ్వలంగా తీర్చిదిద్దే బాధ్యతను తాను స్వీకరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

> “ రాష్ట్రంలో ఒక సైకో వుంది. దానిని చూసి అందరూ భయపడుతున్నారు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చే పెట్టుబడిదారులు వెనకడుగు వేస్తున్నారు. ఆ భూతాన్ని ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించి రాష్ట్రం వదిలి పారిపోయేలా చేయాలి.

LISTEN WATCH

### అభిప్రాయం

మాచర్ల ఘటన విషయంలో ప్రభుత్వం విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని భావిస్తున్నారా?

| అవును | లేదు | చెప్పలేం |
| --- | --- | --- |
| 91% | 4% | 5% |

రేపటి ప్రశ్న : పరామర్శలకు వెళ్లే టీడీపీ నాయకులను పోలీసులు అడ్డుకోవడం భావ్యమని భావిస్తున్నారా?

### కొత్త హంగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని అలరిస్తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికీ చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావాలని చైతన్యరథం అధునాతన సాంకేతిక హంగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సందేశాలు, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

### చైతన్య దీపిక



## భవిష్యత్తుకు తగిన విద్యా విధానం

నూతన జాతీయ విద్యా విధానం ద్వారా దేశంలో దూరదృష్టిగల, భావి కాల లక్ష్యాలున్న విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రాజ్‌కోట్‌లోని శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ సంస్థాన్ 75వ అమృత మహోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన వర్చువల్ విధానంలో శనివారం మాట్లాడారు. 2014 నుంచి దేశంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్, వైద్య కళాశాలల సంఖ్య చెప్పుకోదగ్గ స్థాయిలో పెరిగినట్లు తెలిపారు. 2014 తర్వాత వైద్య కళాశాలల సంఖ్య 65 శాతం కన్నా ఎక్కువగా పెరిగిందన్నారు. నూతన విద్యా విధానం ద్వారా భావి కాల లక్ష్యాలున్న, దూరదృష్టిగల విద్యా వ్యవస్థను రూపొందించడం మన దేశంలో

అమరావతి పేజీ 4



రాష్ట్రం పేజీ 7



ప్రముఖ ప్రభుత్వంతో నారా లోకేష్ భేటీ

ప్రజావాణి పేజీ 9



క్రీస్తు బోధనలు అనుసరణీయం: అచ్చెన్నాయుడు

ప్రత్యేకం పేజీ 15,16



ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



చంద్రబాబు సీఎంగా ఉండగా రేషన్ కార్డుమీద ఐదు సరుకులు ఇచ్చేవారు. పండగలకు కానుకలు ఇచ్చేవారు. ప్రస్తుతం వాటి జాడే కానరావడం లేదు.

- కిడారి శ్రవణ్ కుమార్, మాజీ మంత్రి

స్పందించండి

డిమాండ్

## పింఛన్లు, పథకాలు రేషన్ కార్డుల్లో కోత తగదు

సంక్షేమ పథకాల్లో కోత తగదని నెల్లిమర్ల నగరపంచాయతీ టీడిపి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి అన్నారు. నెల్లిమర్లలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి నిర్వహించారు. నాయకులు పతివాడ తమ్మినాయుడు, లెంక అప్పలనాయుడుతో కలిసి లీలావతి ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. అర్హుల పింఛన్లు, రేషన్ కార్డులు, పథకాల్లో కోతవిధించడం భావ్యం కాదని లీలావతి తెలిపారు.

తెలుసుకోండి

## వైసిపి ప్రభుత్వం అన్నదాతలకు అన్యాయం చేస్తోంది

రైతు దినోత్సవం సందర్భంగా నర్సీపట్నంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో రైతులు నిరసన చేపట్టారు. సిబిఎం కాంపౌండ్ నుంచి అబీడ్స్ మీదుగా ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వినతిపత్రం అందజేశారు. జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వలన రైతులు నష్టపోతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని అయ్యన్న విమర్శించారు.

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాలి

టీడిపి తెలుగు మహిళ ఆధ్వర్యంలో మాటామంతి కార్యక్రమాన్ని 20వ వార్డులో నిర్వహించారు. టీడిపి మహిళా అధ్యక్షురాలు మెట్ట సుజాత సూచనలతో పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత మహిళలతో మాట్లాడారు. టీడిపి ప్రభుత్వంలో ఉన్న పరిస్థితిని, ప్రస్తుత ప్రభుత్వం ధరల మోత తేడాను మహిళలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎంగా చంద్రబాబును గెలిపించాలని ఆమె కోరారు.



# జగన్ ప్రభుత్వానివి ద్వంద్వ విధానాలు

- రేషన్ కార్డులు ఎందుకు తొలగిస్తున్నారు?
- కురుపాం నియోజకవర్గ పరిశీలకుడు నూకరాజు

దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అవలంబించని ద్వంద్వ విధానం జగన్ ప్రభుత్వం అవలంబిస్తోందని టీడిపి రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకుడు గంటా నూకరాజు విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకమాట, అధికారంలోకి వచ్చిన తరువాత మరోమాట చెప్పడంలో జగన్‌కు మించిన వారెవరూ ఉండరని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజా నివేదిక ప్రకారం 15 లక్షల రేషన్ కార్డులు తొలగించి, 58 వేల కొత్త కార్డులు ఇస్తున్నారని అన్నారు. ఇన్ని లక్షల కార్డులు ఎందుకు తొలగిస్తున్నారో ప్రభుత్వం దగ్గర సమాధానం ఉందా? అని ప్రశ్నించారు. బియ్యం కార్డు లేకపోతే అమ్మఒడి, పింఛన్లు, రైతు భరోసాలకు అనర్హులు కదా అని నిలదీశారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు 15 లక్షల బియ్యం కార్డులు తొలగిస్తే, ఆ కుటుంబాలన్నింటికి ప్రభుత్వ పథకాలు నిలిచిపోయినట్లేనని, అంటే తొలగించిన ఈ 15 లక్షల కుటుంబాలు కోటీశ్వర్లేనా? అని ఘాటుగా స్పందించారు. జగన్ అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రంలో 1. 57 కోట్ల బియ్యం కార్డులు ఉండేవని, ఇప్పుడు 1.45 కోట్లు మాత్రమే ఉన్నాయని నూకరాజు అన్నారు.

# వైసిపి ప్రభుత్వం పీకల్లోతు అప్పుల్లో మునిగిపోయింది: పైలా

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరాపల్లి మండలం వెంకటరాజుపురం గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టారు. రైతులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, తెలుగుదేశం పార్టీని గెలిపించి అభివృద్ధికి అవకాశం ఇవ్వాలన్నారు.

ఆలోచించండి

## ఇలాంటి సర్కారు అవసరమా?

పేదల సంక్షేమానికి కోతలు విధిస్తూ, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే ప్రభుత్వం, పూర్తిగా అవినీతి, అప్పుల్లో కూరుకుపోయిందని పైలా తెలిపారు. ఇలాంటి సర్కారు ప్రజలకు అవసరమా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో టీడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## రాష్ట్రంలో ప్రజలు ఒక రాజధానిని మాత్రమే కోరుకుంటున్నారు

రాష్ట్రంలో ప్రజలు ఒక రాజధాని మాత్రమే కోరుకుంటున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఈ విషయం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాజాం పర్యటనలో తేటతెల్లమైందన్నారు. ప్రజలను చైతన్య పరచడంలో భాగంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్నారన్నారు. రాజాంలో ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించిందన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడాన్ని బట్టి ఉత్తరాంధ్రవాసులు మూడు రాజధానులను కోరుకోవడం లేదని, ఏకైక రాజధానిగా అమరావతిని మాత్రమే కోరుకుంటున్నారని స్పష్టమైందన్నారు. గతంలో ప్రజలు మూడు రాజధానులు కోరుకుంటున్నారు అంటూ చంద్రబాబు విశాఖ వచ్చినప్పుడు ప్రజలు అడ్డుకున్నారని చెప్పుకున్న వైసిపి నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని రామ్ సవాల్ చేశారు. దీనికి మంత్రులు సమాధానం చెప్పాలన్నారు.



LISTEN

శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలసలో టీడిపి తెలుగు మహిళల ఆధ్వర్యంలో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. టీడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత స్థానిక మహిళలతో మాట్లాడారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

> ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేసి వైసిపి పాలన సాగిస్తోంది. సమస్యలపై ప్రజలకు ప్రశ్నించే హక్కు లేకుండా పోయింది. వైసిపిని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారు.
> -గంటి హరీష్ మాధుర్, అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి



## సంక్షిప్తం

ఇదీ పాలన

### ఒక ఫ్యాన్, లైట్‌కు విద్యుత్ బిల్లు రూ.28,859

వృద్ధ దంపతులు వాడుకునేది ఒక లైటు, ఒక ఫ్యాన్. వారికి వచ్చిన కరెంట్ బిల్లు ఎంతో తెలుసా? రూ.28,859. ఈ బిల్లు ఆధారంగా వీరికి పింఛన్ కట్. ఇదీ జగన్‌మోహన్‌రెడ్డి పాలన. కృష్ణంపాలెం గ్రామంలో గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో వెలుగు చూసిన సంఘటన. ఇలాంటి వింతలు ఎన్నో ఉన్నాయి. అందుకే వైసిపి ఎమ్మెల్యేలు గడప తొక్కడం లేదు.

ద్రోహం

### అన్ని వర్గాల వారిని మోసం చేసిన వైసిపి ప్రభుత్వం

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని మండ పేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు అన్నారు. కపిలేశ్వరపురం మండలం వాకతిప్పలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దుచేసిన వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు.

ఆందోళనకరం

### మధ్యాహ్న భోజనం బాగుండడం లేదు: తల్లుల ఫిర్యాదు

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం బాగుండడం లేదని విద్యార్థుల తల్లులు ఎమ్మెల్యే రామరాజుకు ఫిర్యాదు చేశారు. కాళ్ళ జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడానికి వెళ్లిన ఉండి ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనంను పరిశీలిం చారు. విద్యార్థుల తల్లులు మాట్లాడుతూ భోజనం తిన్న పిల్లలు కడుపునొప్పితో బాధపడు తున్నారని వాపోయారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.

# రైతు కంట కన్నీరు రాష్ట్రానికి అరిష్టం జగన్ పాలనలో అన్నింటా దోపిడి

-రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేశారు
-మాజీ ఎమ్మెల్యే సత్యానందరావు

రైతు కంట కన్నీరు రాష్ట్రానికి అరిష్టమని, వెఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్నింటా దోపిడి జరుగు తుందని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆరోపిం చారు. కొత్తపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గుమ్మిలేరులో బండారు పర్యటిం చారు. ముందుగా జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతులను ఘనంగా సన్మానించారు. సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి లేదన్నారు.



LISTEN

కొత్తపేటలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో సత్యానంద రావుతోపాటు రెడ్డి రుద్రయ్య చౌదరి, గోడవర్తి ముత్యాల, సత్యనారాయణ, గోడవర్తి దుర్గాప్రసాద్, ఈదల వీర్రాజు, యాదగని సత్యనారాయణ,అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులను కించపరచేలా మాట్లాడడం సరికాదు: ఆరేపల్లి

గౌడ కులస్తులను, వారి గీత వృత్తిని కించపరిచే విధంగా నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడడం తగదని నూజివీడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు అన్నారు. టీడిపి కార్యాలయంలో ఆయన విలేకరు లతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గౌడ ఓట్లను దండుకొని ఎమ్మెల్యే అయి ఇప్పుడు గీత వృత్తిదారులకు మూలాధారమైన తాటి చెట్టుని, కల్లుగీత వృత్తిని కించపరిచేలా మాట్లాడడం ఎమ్మెల్యే ప్రతాప్‌కు తగదన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్వహించే బీసీ గర్జనలు, బీసీలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికే అని అన్నారు.

విసిగిపోయారు

### గౌడ కులస్తుల సత్తా చూపుతాం

రాబోయే కాలంలో గౌడ కులస్తుల సత్తా ఏమిటో చూపిస్తామని నూజివీడు మండల తెలుగుదేశం నాయకులు అన్నారు. మల్లవల్లి కోటేశ్వరరావు, పామర్తి నరసింహారావు, కూరాకుల సాంబశివ పంగిడేశ్వరరావు, ముల్లంగి శ్రవణ్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.

ప్రశ్నించాలి

### ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి మోసగించిన జగన్

ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న ముఖ్యమంత్రి వారిని నట్టేట ముంచేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ధ్వజమెత్తారు. ఏలూరు 6వ డివిజన్ తూర్పు వీధి ఫిలాస్ పేట నుంచి టీడిపి చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బడేటి చంటి రచ్చబండ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ప్రజా సమస్య లను అడిగి తెలుసుకున్నారు. 14 అంశాల్లో వారి అభిప్రాయాలను సేకరించారు.



LISTEN

వేడంగిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అంగర రామమోహన్, నిమ్మల రామానాయుడు, కార్యకర్తలు, అభిమానులు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రతిపక్షంపై నిత్యం ఆరోపణలు చేస్తున్న వైసిపి మంత్రులు, నాయకులు పాలనలో జరుగుతున్న అవినీతిని ఎందుకు ప్రశ్నించరు. టిడిపిపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోండి.

– రావి వెంకటేశ్వరరావు, టిడిపి గుడివాడ ఇన్‌చార్జి



# అన్ని రకాల పాత్రలకు న్యాయం చేసిన విలక్షణ నటుడు కైకాల: బొండా ఉమా

అంజలి

తెలుగు చిత్ర పరిశ్రమలో నాలుగు తరాల వారితో సుమారు 700కు పైగా చిత్రాల్లో నటించి, ఏ రకమైన పాత్ర అయినా అవలీలగా చేయగలిగిన గొప్ప నటుడు కైకాల సత్యనారాయణ అని, ఇటు క్యారెక్టర్ ఆర్టిస్టుగా, కామెడీ నటుడిగా, విలన్‌గా, ముఖ్యంగా యముడు పాత్ర వేరెవ్వరూ చేయలేనంతగా జీవించిన కైకాల సత్యనారాయణ మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. విజయవాడలోని మొగల్రాజపురంలో ఉన్న సెంట్రల్ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో కైకాల సత్యనారాయణకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ టిడిపితో కైకాలకు విడదీయ లేనంత బంధం ఉందన్నారు. ఎన్టీఆర్ టిడిపిని స్థాపించిన నాటి నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొనే వారని, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా టిడిపికి, ప్రజలకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, దెందుకూరి మురళీ కృష్ణంరాజు, బెజ్జం జయపాల్, మారుతి పాల్గొన్నారు.

నివాళి

### ఎంపీగా ఎన్నో సేవలు

ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌తో కైకాల సత్యనారాయణకున్న అనుబంధాన్ని బొండా ఉమా గుర్తుచేసు కున్నారు. ఎంపీగా ఆయన బందరులో ఎంతో అభివృద్ధి చేసి చూపించారన్నారు.



LISTEN

తిరువూరులో శనివారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేకు కట్ చేస్తున్న టిడిపి రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు రెవరెండ్ పుష్పరాజ్, శావల దేవదత్, నల్లగుట్ల స్వామిదాస్ తదితరులు



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీ 12వ డివిజన్‌లో పర్యటించి స్థానికుల సమస్యలు వింటున్న మాజీ మంత్రి దేవినేని ఉమా

మండిపాటు

## వచ్చే ఎన్నికల్లో వైసిపికి ప్రజలే బుద్ధి చెబుతారు: గద్దె

టిడిపి అధినేత పిలుపు మేరకు రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులైన డూండీ రాకేష్ సారథ్యంలో 'ఇదేం ఖర్మ మన వ్యాపారులకు' అనే కార్యక్రమం జరిగింది. విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గురించి ఎవరిని అడిగినా చెబుతారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజల్లో కష్టాలు మొదలయ్యాయన్నారు. వ్యాపారులకు నష్టాలు తప్ప లాభాలు లేవన్నారు. పన్నుల రూపంలో చిరు వ్యాపారుల నుంచి కూడా దండుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే వైసిపికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. అవినీతికి అంతం పలికి టిడిపికి విజయాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీలు బండ్ల కోటేశ్వరరావు, గుమ్మడి గురుప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి తుమ్మల శేషు, మచిలీపట్నం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు గొరనేని రవికుమార్, కార్యదర్శి శ్రీనివాసు, కార్పొరేటర్లు సాయిబాబా ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు పలువురు వ్యాపారులకు వైసిపి అసమర్థ పాలన గురించి వివరించారు.

సంక్షిప్తం

బహుమానం

## మంగళగిరి ప్రార్థనాలయాలకు క్రిస్మస్ కానుక

టిడిపి యువనేత నారా లోకేశ్ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణం 32వ వార్డులో దైవ సేవకులకు టిడిపి నాయకులు క్రిస్మస్ కానుకలు అందజేశారు. ఆరు ప్రార్థన మందిరాల్లో దైవ సేవకులకు లోకేష్ ఈ కానుకలు పంపించారు. నూతన వస్త్రాలు, క్యాలెండర్లతో కూడిన సందిని పాస్టర్లకు అందజేశారు. కానుకలు అందజేసిన వారిలో టిడిపి నాయకులు బందుల కాంతారావు, సయ్యద్ ఖాదర్, వర్ల రమేష్, సయ్యద్ ఖలీల్, మోడీ తిరుపతయ్య ఉన్నారు.

వైభవం

## పెనుగంచిప్రోలులో టిడిపి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

టిడిపి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామంలోని పడమట బజారు దళితవాడలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఇన్‌చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. టిడిపి పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం

## తిరువూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా తిరువూరులోని ఏడో వార్డులో శనివారం టిడిపి నేతలు పర్యటించారు. టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్, నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తిన శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి, రాష్ట్ర బీసీ నాయకులు కందిమళ్ల శేషగిరిరావు తదితరులు ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం.
పేదల సంక్షేమానికి కోతలు విధిస్తూ, అభివృద్ధికి ఆమడ
దూరంలో ఉంది. ఇలాంటి ప్రభుత్వం మనకు అవసరమా?
- ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్యే, పర్చూరు

మంచిరోజులెప్పుడు

ఇదేం పాలన

## వైసిపి పాలనలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

కనిగిరి టీడీపి ఇ.ర్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు వెలిగండ్ల మండల కేంద్రంలో నియోజకవర్గ కస్టర్ ఇంచార్జ్ దొడ్డా వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. వైసీపీ పాలనలో ప్రజలు అధిక ధరలు, పన్నులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎంను చేయాలని కోరారు.

తెలుసుకోండి

## వెనుకబడిన వర్గాలను ఆదుకుంది టిడిపినే

గుడ్లూరు మండలం, రాళ్లపాడు గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు, జగన్ అస్తవ్యస్త పాలన గురించి వివరించారు. రచ్చబండ నిర్వహించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చంద్రబాబు ఎంతో పాటు పడ్డారని, వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించారన్నారు.

మంచి శకునం

## తెలుగుదేశం పార్టీలో చేరిన 50 కుటుంబాలు

ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు పట్టణం నల్లబండ బజారుకు చెందిన 50 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారికి కండువా కప్పి అశోక్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. డ్వాక్రా మహిళలను మోసం చేయడమే కాకుండా మద్యం నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ మహిళలను మోసం చేశారన్నారు.



LISTEN

చెన్నూరు బిసి కాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న యూనిట్ ఇన్‌చార్జ్ మట్టం శ్రావణి, బూత్ కన్వీనర్ మేకల భాస్కర్, శ్యామల, గోవిందమ్మ, మాధవి.

# ప్రజలంతా ఏకమై వైసిపి ప్రభుత్వ అవినీతి పాలనను తరిమి కొట్టాలి: కందుల

పాలన అధ్వాన్నం

వైసీపీ అవినీతి పాలనను తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మార్కాపురం 32వ వార్డులోని 75, 76 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో నిత్యావసరాల నుంచి చెత్త వరకూ పన్నులు విధించి ప్రజలను పీడిస్తున్నారన్నారు. త్వరలో టీడీపీ ప్రభుత్వం రామన్నదని, మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటుచేసి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు చైతన్యవంతులై వైసిపి నాయకులకు అడ్డుకట్ట వేసేవిధంగా ఓటుతో సమాధానం చెప్పాలన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో కరెంటు బిల్లు ఎక్కువ వస్తే రేషన్‌కార్డు, పెన్షన్లు తొలగిస్తున్నారని విమర్శించారు. వైకాపా అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రంలో 80 శాతం మంది తెల్ల రేషన్ కార్డుల మీద ఆధారపడి బతుకుతున్నారని, వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని గొప్పలు చెప్పిన జగన్ నేడు ఎందుకు దారుణంగా వ్యవహరిస్తున్నారని కందుల అడిగారు. దరఖాస్తు చేసుకున్న వారికి 10 రోజుల్లో బియ్యం కార్డు, 20 రోజుల్లో ఆరోగ్య శ్రీ కార్డు, 90 రోజుల్లో ఇళ్ల పట్టాలు ఇస్తామని సీఎం ఎంతవరకూ అమలు చేశారని ప్రశ్నించారు.

ఆలోచించండి

## ప్రభుత్వం గొప్పలు చెబుతోంది

వృద్ధులకు, దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్లు ఏదో ఒక కారణం చెప్పి తొలగించి, తొలగించిన వాటిలో కేవలం పది శాతం కొత్తవి ఇచ్చి ప్రభుత్వం గొప్పలు చెబుతోందని కందుల అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు.



LISTEN

మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు నారాయణ ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నేత అసనాపురం వెంకటేశ్ పాల్గొన్నారు.

## జగన్‌వి హత్యారాజకీయాలు: పత్తిపాటి పుల్లారావు

అత్యంత క్రూరమైన ఆలోచనల్ని జగన్ ఎదుటివారికి ఆపాదిస్తూ, ప్రజల్ని ఏమార్చాలని చూస్తున్నాడని. ప్రజావిశ్వాసం కోల్పోయాడు కాబట్టే, జగన్ మాచర్ల మారణ హోమంతో రాష్ట్రంలో హత్యారాజకీయాలకు బీజం వేశాడని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు సీఎం పెత్తందారీ పోకడలకు నిలువెత్తు నిదర్శనాలని, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం దారుణాలకు తెగబడుతూ, హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తోందని అన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారు. ఎలాగైనా ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలనే ఆలోచనలో ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చెబుతారు.

- భూపేష్‌రెడ్డి, టిడిపి జమ్మలమడుగు నేత

## సంక్షిప్తంగా

సమరం

### కదిరాయచెరువులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలకడ మండలం కదిరాయచెరువు గ్రామంలో శనివారం టిడిపి నేతలు పర్యటించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డితో కలిసి నాయకుడు శ్రీరామనేని జయరామ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

సమావేశం

### కమలాపురంలో టిడిపి నేతల సమీక్షా సమావేశం

టిడిపి కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం టిడిపి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాచిరెడ్డిపల్లె నియోజకవర్గంలోని చెన్నూరు మండలానికి చెందిన రమణపల్లి, రచ్చినాయపల్లి పంచాయతీ ముఖ్య నాయకులు, ఇన్‌చార్జుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి ఎలా కృషి చేయాలనే అంశంపై అవగాహన కల్పించారు.

దిశానిర్దేశం

### ఓట్ల నమోదుపై టిడిపి నేతలకు అవగాహన

టిడిపి జమ్మలమడుగు ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన ఎర్రగుంట్ల టౌన్‌లోని కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. టిడిపి క్లస్టర్లు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఏజెంట్లు, మండల ముఖ్య నాయకులకు ఈ శిక్షణ ఇచ్చారు. సూపర్ 30, కొత్త ఓట్ల నమోదు, మరణించిన వారి ఓట్లను తీసేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.



LISTEN

టిడిపి జమ్మలమడుగు ఇన్‌చార్జి భూపేష్ సుబ్బరామి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

ఉద్రిక్తత

### రామసముద్రం పోలీస్‌స్టేషన్ వద్ద టిడిపి ఆందోళన

అన్నమయ్య జిల్లా రామసముద్రం పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. టిడిపి నాయకులు శుక్రవారం తంబళ్లపల్లెలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తుండగా, వైసిపి నాయకులు ఘర్షణకు దిగారు. అయితే, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి టిడిపి నాయకులను అరెస్టు చేసి రామసముద్రం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీస స్టేషన్ వద్దకు టిడిపి శ్రేణులు భారీగా చేరుకుని ఆందోళన నిర్వహించారు. అక్రమంగా అరెస్టు చేసిన టిడిపి నాయకులను వెంటనే విడుదల చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు.

# టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధే వైసిపి చేసిందేముంది?

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నేత అలం నరసానాయుడు

ప్రతి గ్రామంలో 'ఇదే ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం చేస్తుంటే టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధే తప్ప వైసిపి చేసిన పని ఒక్కటి కూడా కనిపించడం లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యుడు అలం నరసానాయుడు అన్నారు. అనంతపురం నియోజకవర్గం నార్పల మండలం రంగాపురంలో శనివారం ఆయన పర్యటించారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసానాయుడు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పి టిడిపిని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. టిడిపి జిల్లా నేత ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, అందుబాటులో లేని ఇసుక, పెరిగిన సిమెంట్, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు, ఇష్టానుసారంగా పెంచిన కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు, బస్సు చార్జీలను పరిశీలిస్తే వైసిపి దుర్మార్గ పాలన అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

భరోసా

### ఇంటింటికీ తిరిగి ప్రచారం

ఇదేం ఖర్మలో భాగంగా ఇంటింటికీ తిరిగిన నరసానాయుడు స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను కరపత్రాల రూపంలో ప్రజలకు పంపిణీ చేశారు.



LISTEN

ఇదేం ఖర్మలో భాగంగా అనంతపురంలోని రంగాపురంలో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకుంటున్న ఆలం నరసానాయుడు

# రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



“ అభివృద్ధి గురించి పట్టించుకోని వైసిపి ప్రభుత్వం అవినీతిలో మాత్రం ముందుకు దూసుకెళ్తోంది. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు.

– నారా లోకేష్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



LISTEN

విజయనగరం జిల్లా గజపతినగరం చంద్రబాబు నాయుడు రోడ్‌షోలో పాల్గొన్న అశేష ప్రజానికం

సందడి

## విదేశీ పెట్టుబడుల్లో 10వ స్థానానికి దిగజారిన ఏపి

రాష్ట్రాని వచ్చే విదేశీ పెట్టుబడుల బాగా తగ్గిపోయ్యాయి. ఈ ఏడాది జనవరి-సెప్టెంబరు మధ్యకాలంలో వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ)లో ఆంధ్రప్రదేశ్ 10వ, తెలంగాణ 7వ స్థానాల్లో నిలిచాయి. ఈ తొమ్మిది నెలల్లో దేశంలోకి 42,509 మిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు రాగా అందులో ఆంధ్రప్రదేశ్‌కు 217 మిలియన్ డాలర్లు (0.51%) మాత్రమే దక్కాయి. తెలంగాణకు 1287 మిలియన్ డాలర్లు (3.02%) చేజిక్కాయి. ఈ విషయంలో మహారాష్ట్ర (32%), కర్ణాటక (23%), ఢిల్లీ (14%), గుజరాత్ (9.69%), హరియాణా (5.90%) తొలి అయిదు స్థానాల్లో నిలిచాయి. రాజ్యసభలో కేంద్ర వాణిజ్య శాఖ సహాయ మంత్రి సోమ్‌ప్రకాశ్ ఈమేరకు సమాధానం ఇచ్చారు.

అయ్యో అన్నదాత

## భీమసింగి చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తా: చంద్రబాబు

గజపతినగరం రోడ్‌షోలో చంద్రబాబు హామీ
భారీగా తరలివచ్చిన జనసందోహం

తెలుగుదేశం పార్టీ అధికారికి రాగానే భీమసింగి చక్కెర కర్మాగారాన్ని తిరిగి తెరిపిస్తానని పార్టీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. రైతాంగాన్ని ఆదుకుంటానని చెప్పారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గజపతినగరంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్ షోలో చంద్రబాబు ప్రసంగించారు. రోడ్ షోకు ప్రజానీకం పెద్దఎత్తున తరలివచ్చారు. గజపతినగరం అంతా జనసమూహంతో కిక్కిరిసిపోయింది. చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ జగన్ పాలనలో పేదల జీవితాలు దుర్భరం అయ్యాయన్నారు. బటన్ నొక్కుడు పేరుతో ప్రజాధనాన్ని బొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం పోవటం ఖాయమన్నారు. కొందరు అధికారులు మినహా ఎక్కువమంది పోలీసులు ప్రజల పక్షానే వున్నారని చంద్రబాబు చెప్పారు. పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టే కళంకిత పోలీసులను వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. భయపడితే బానిసత్వం చేయాల్సి ఉంటుందన్నారు. కొంతమంది శాసనసభ్యులు ఇసుక దోపిడీదారులుగా తయారయ్యారని ఆరోపించారు. ఉత్తరాంధ్రలో మంత్రి బొత్స, ఆయన సోదరుడు తులసివనంలో గంజాయి మొక్కలా తయారయ్యారని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసీపీ ప్రభుత్వ బాదుడే బాదుడు కనిపిస్తుందని చంద్రబాబు చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్ర సర్వ నాశనం అయిందన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సిఎంకు పాలించే అర్హత లేదని ఆయన పేర్కొన్నారు. జగన్ ఒక బందిపోటు మాదిరి మారితే, గజపతినగరం ఎమ్మెల్యే దోపిడీదారుగా వ్యవహరిస్తున్నారని ఆయనారోపించారు. గజపతినగరం ఎప్పుడూ టిడిపికి కంచుకోటగా వుండేదని చంద్రబాబు చెప్పారు. వచ్చే ఎన్నికలలో టిడిపిని గెలిపించడం ద్వారా పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

పరామర్శ

## మాచర్ల వెళ్లిన న్యాయవాదులు

మాచర్ల సంఘటనలో అక్రమంగా అరెస్ట్ కాబడి గురజాల సబ్‌జైల్‌లో వున్న మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తల్ని శనివారం టీడిపి న్యాయవాదుల బృందం పరామర్శించింది. న్యాయవాదులు పారా కిషోర్, దాసరి రవీంద్ర బాబు,కందిమళ్ల సూర్య రాజు, గంగుల శ్రీనివాస రావు, గురజాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ ,అక్కినేని ప్రసాద్ తదితరులు బాధితులను కలిసి వారికి మనోధైర్యం కలిగించారు.



కితాబు

## కల్మషం లేని వ్యక్తి ఎన్టీఆర్

రాజకీయాల్లో కొత్త ఒరవడి తెచ్చి విప్లవం సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్ అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొనియాడారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్దపీట వేశారన్నారు. ఎన్టీఆర్ కల్మషం లేని వ్యక్తి, భోళాతనంగా ఉండేవార న్నారు. సిద్ధాంతాలు వేరైనా పద్ధతులు పాటించే వారంటే తనకు గౌరవమని చెప్పుకొచ్చారు. ఉచితాలు అనుచితం అని, చేపలు పెట్టడం కాదు పట్టడం నేర్పాలని హితవు పలికారు. సమాజంలో అశాంతి పెరుగుతుందన్నారు.

## మైనార్టీ ప్రముఖులతో నారా లోకేష్ భేటి

వైసీపీ అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనారిటీలపై దాడులు తీవ్రం అయ్యాయని, మైనారిటీల నిధులు మళ్లించారని, సంక్షేమపథకాలు ఆపేశారని ముస్లిం మైనారిటీ పెద్దలు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. హైదరాబాద్ నివాసంలో శనివారం ముస్లిం మైనారిటీ ప్రముఖులు, టిడిపి నేతలతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భేటీ అయ్యారు. జగన్ రెడ్డి పాలనలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు వారు వివరించారు. మైనారిటీల పోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.



LISTEN

హైదరాబాద్ నివాసంలో శనివారం మైనార్టీ నాయకులతో నారా లోకేష్ భేటీ అయ్యారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1924



భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి. 2015 లో దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న లభించింది.

40 వసంతాల తెలుగుదేశం

# చైతన్యరథం

ఆదివారం, 25 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టీ రామారావు



ప్రధాని పీవీకి స్వాగతం పలుకుతున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టీ రామారావు

## జగన్ మార్క్ సంక్షేమం ఇదే!

తన పుట్టినరోజు సందర్భంగా సీఎం జగన్ సీనియర్ సిటిజన్లకు కోలుకోలేని షాక్ ఇచ్చారు. కొత్తగా రెండున్నర లక్షల మందికి పెన్షన్ ఇస్తామంటూ ప్రకటనలు గుప్పించి నాలుగు నుంచి ఆరు లక్షల మందికి వృద్ధాప్యపు పెన్షన్లలో కోత పెట్టారు. ప్రతి ఏడాది రెండు దఫాలుగా కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తామని చెప్పి, అప్పటికే ఉన్న జాబితాను కుదించడం రివాజుగా మార్చేశారు. ఇందుకోసం రకరకాల సాకులు చెప్పడం జగన్‌కే చెల్లుబాటు అవుతన్నది. ఈ మూడున్నర ఏళ్లలో ఒక్క సారి కూడా చెప్పింది చేసిన దాఖలాలు లేవు. సీనియర్ సిటిజన్లకు పెన్షన్ కోత పెట్టడానికి చెప్తున్న కారణాలు వింత గొలుపుతున్నాయి. ఇందుకు ఆరంచెల వడపోత విధానాన్ని ఎంచుకున్నారు. ఒక నెల కరెంట్ వినియోగం 300 యూనిట్లు దాటితే పెన్షన్ కట్. అలాగే ఆ కుటుంబంలో ఎవరైనా ఆదాయం పన్ను కడితే వారికీ పెన్షన్ ఉండదు. వెయ్యి అడుగుల ఇంట్లో ఉంటే ఆ కుటుంబంలో ఎవరికీ పెన్షన్ రాదు. ఇలాంటి అసంబద్ధ షరతులతో జగన్ సంక్షేమం అంటే ఇదేనని నిరూపిస్తున్నారు. మరోపక్క ఏదో ఒక సాకు పెట్టి ప్రత్యర్థులు, సానుభూతిపరుల పింఛన్లు తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒక్క ఉమ్మడి కృష్ణా జిల్లాలో దాదాపు 60 వేల నుంచి 75 వేల పింఛన్లకు కోత పెట్టనున్నారని తెలుస్తోంది. ఇటీవల వాలంటీర్లు పార్టీల పరంగా కుటుంబ వివరాలు సేకరించారు. తమ పార్టీ విధేయులు కానివారిని జాబితా నుంచి తొలగించేందుకే ఈ ప్రక్రియ. అందుకే జగన్ రెడ్డి ప్రభుత్వంపై రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతోంది.

## పరామర్శలకూ వెళ్లకూడదా?

టీడీపీ నాయకులు, శ్రేణుల పట్ల జగన్ సర్కార్ దారుణమైన దమనకాండను ప్రదర్శిస్తున్నది. తమ పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్న తెలుగుదేశం కార్యకర్తలపై దాడులకు తెగబడుతోంది. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు తమ కార్యక్రమాలు జరుపుకునే హక్కు, స్వేచ్ఛ ఉన్నాయి. పోలీసులు ఈ విషయాన్ని మర్చిపోయి ప్రభుత్వ పెద్దలు చెబుతున్నట్టల్లా ఆడుతున్నారు. హత్యలకు, దాడులకు గురైన నేతల కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెడుతున్న టీడీపీ నాయకులను సైతం అడ్డుకోవడం అప్రజాస్వామికం. ప్రభుత్వాలేగాని, పార్టీలు శాశ్వతం కాదన్న వాస్తవాన్ని పోలీసులు తెలుసుకుంటే మంచిది.

# మూడు రాజధానుల నాటకానికి 'చెక్' పెట్టిన చంద్రబాబు




శ్రీనివాస ప్రసాద్

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఉత్తరాంధ్ర పర్యటనలో రాజధానిపై విస్పష్ట ప్రకటన చేశారు. రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా వుంటుందని వెల్లడించారు. ఇంతకుముందు రాయలసీమలోని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోనూ ఇదే రీతిన ప్రకటన చేశారు. అమరావతిని ఏకైక రాజధానిగా అంగీకరించే వారంతా చేతులు పైకెత్తాలని చంద్రబాబు కోరినప్పుడు బొబ్బిలిలో బహిరంగసభకు హాజరైన వేలాదిమంది చేతులు పైకెత్తి హర్షధ్వానాలు చేశారు. మీకెన్ని రాజధానులు కావాలని అడిగినప్పుడు ప్రజలంతా ఒకే రాజధాని అంటూ నినదిస్తూ ఒక వేలు పైకెత్తి చూపించారు. ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న విధంగా మూడు రాజధానులకు ప్రజా మద్దతు లేని విషయాన్ని చంద్రబాబు వ్యూహాత్మకంగా బట్టబయలు చేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర పర్యటనలలో చంద్రబాబు అమరావతిపై స్పష్టమైన ప్రకటన చేయటం, దానికి ప్రజల నుంచి పూర్తిస్థాయిలో మద్దతు లభించటంతో మూడు రాజధానుల అంశం దూదిపింజలా తేలిపోయింది. కర్నూలులో న్యాయ రాజధాని అని ప్రజలకు చెప్పి, సుప్రీం కోర్టులో అందుకు విరుద్ధంగా పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించి, రాజధానుల విషయంలో ప్రభుత్వం ఏ విధంగా మభ్య పెడుతున్నదీ వివరించారు. అదే విధంగా విశాఖను పాలనా రాజధానిగా చేస్తామని ఒక పక్క చెబుతూనే, గంజాయి, మాదక ద్రవ్యాల కేంద్రంగా మార్చారని చంద్రబాబు ఆరోపించారు. ఉత్తరాంధ్రలో విలువైన సంపదను దోపిడీ చేసేందుకే మూడు రాజధానుల నాటకం ఆడుతున్నారన్న చంద్రబాబు వ్యాఖ్యలకు అక్కడి ప్రజలంతా హర్షధ్వానాలతో మద్దతు తెలిపారు. అమరావతిని నిలిపివేయటం వల్ల మూడు లక్షల కోట్ల సంపద ఆవిరైపోయిందని చెప్పారు. రానున్న ఎన్నికలలో మూడు రాజధానుల వాదనతో ముందుకెళ్లాలని భావిస్తున్న వైసీపీకి చంద్రబాబు ఇప్పుడే 'చెక్' పెట్టారు.



WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్‌రెడ్డి సభకి రాకుంటే పథకాలు కట్. చంద్రబాబు సభకి వెళ్తే స్కీంలు బంద్. జనంపై వేలాడే జగన్ కత్తికి రెండువైపులా పదునే.

- చింతకాయల అయ్యన్న పాత్రుడు, మాజీ మంత్రి

## ఏమన్నారంటే



### క్రీస్తు బోధనలు ఆచరణీయం: అచ్చెన్నాయుడు

క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నేడు క్రిస్మస్‌ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ తనజీవితం ద్వారా సన్మార్గానికి బాటలు వేశారని, ఈ క్రిస్మస్ క్రైస్తవ సోదరులందరిలో సంతోషం నింపాలన్నారు. ప్రతి ఒక్కరూ కరుణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలన్నారు. తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలని, క్రీస్తు బోధనలను ఎప్పటికీ మనుషులందరినీ సన్మార్గంలో నడిపించాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.



### పేదలను ప్రేమించి ఆదుకోవాలి: నందమూరి బాలకృష్ణ

ప్రతిఒక్కరూ పేదలను ప్రేమించి ఆదుకోవాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. క్రీస్తు జన్మదినాన్ని ప్రపంచమంతా క్రిస్మస్ మహోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మానవులలో ప్రేమ, కరుణ, శాంతి వెల్లివిరియాలని, ఆ గుణాలు ఉన్నప్పుడే మనిషి పరిశుద్ధుడు అవతాడని ఏసుక్రీస్తు బోధించారని, ఏసుక్రీస్తు మానవాళి అభివృద్ధికి శాంతి ఎంతో ముఖ్యమని చెప్పారని, అందుకే క్రీస్తును 'ప్రిన్స్ ఆఫ్ పీస్' అంటున్నారు. అందరిలో దేవుడున్నాడని, ఎవరినీ బాధించరాదని, పేదలను, రోగులను ప్రేమించి సాధ్యమైనదానిలో వారిని ఆదుకోవాలని కోరారు.




### రాష్ట్రాన్ని జగన్ దివాలా తీయించారు: సోమిరెడ్డి


దేశంలో ఏ రంగంలో చూసిన జగన్ నెం.1గా తయారయ్యాడని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తలసరి రైతు అప్పు రూ.2.45 లక్షలతో ఏపి అగ్రస్థానంలో ఉందని అన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను అస్థవ్యస్తం చేశారని అన్నారు. ఇవ్వన్ని రాజ్యసభ సాక్షిగా కేంద్ర మంత్రులు చెప్పిన విషయాలేనని ఆయన స్పష్టం చేశారు. రైతుల ఆత్మహత్యల పెరుగుదలలోనూ ఏపిదే ప్రథమ స్థానం అని లోకసభ సాక్షిగా మంత్రి వెల్లడించారని ఆయన పేర్కొన్నారు. రకరకాల పన్నుల బాధుడుతో అత్యధిక పెట్రోలు ధర వసూలు చేస్తోన్న రాష్ట్రాలలో ఏపిదే ప్రథమస్థానం అని సోమిరెడ్డి అన్నారు.



### రాయలసీమకు జగన్ నమ్మకద్రోహం: కాల్వ ధ్వజం

సీఎం జగన్మోహన్‌రెడ్డి రాయలసీమ ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతున్నాడని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. రాయదుర్గంలో విలేకర్లతో శనివారం ఆయన మాట్లాడారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల పనులను పూర్తిగా నిలిపివేసి ఈ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. కర్నూలుకు న్యాయరాజధాని పేరిట మరో మోసానికి తెరలేపారన్నారు. అందులో భాగంగా జ్యుడీషియల్ అకాడమీ ఏర్పాటు చేస్తామని నమ్మించి, తాజాగా గుంటూరు జిల్లా మంగళగిరిలో జ్యుడిషియల్ అకాడమీ ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తూ నయవంచనకు పాల్పడుతున్నాడన్నారు.

## అతిథ్యం



LISTEN

గ్రామాల్లో పందెం రాయుళ్లు కోడిపందాలకు సిద్ధమవుతున్నారు పుంజులకు మంచి ఆహారం, ప్రత్యేక శిక్షణ ఇచ్చి పుష్టిగా తయారు చేస్తున్నారు.




LISTEN

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, జీవన విధానాలపై సూచనలు అందిస్తున్న న్యూట్రిఫుల్ యాప్‌ను వాట్సప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# ఇసుక అక్రమ రవాణా

## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం




ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది. కృష్ణా నది రేవుల్లో తవ్వకాలు చేస్తూ పగలు ఎడ్లబళ్లపై తీసుకుకొచ్చి, రాత్రుళ్లు ట్రాక్టర్లు, లారీలపై ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కొంతమంది నాయకులు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. రొయ్యూరు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, గుర్విందపల్లి, ఐలూరు గ్రామాల్లో కృష్ణానది ఒడ్డున రేవులున్నాయి. వాటిలో ఇసుక బయటపడిన రేవుల నుంచి ఎడ్లబళ్ల ద్వారా గ్రామాల్లోకి తరలిస్తున్నారు. కొంతమంది అవసరానికి తోలుకుంటుంటే, మరి కొందరు వ్యాపారం చేసుకుంటున్నారు. ఎడ్ల బళ్ల ద్వారా తీసుకొస్తున్న ఇసుకను అక్రమార్కులు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. తోట్లవల్లూరు మండలంలోని ఐలూరు గ్రామంలో ప్రధాన కేంద్రంగా ఇసుక అక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ఈ ప్రాంతంలో బండి ఇసుక రూ.300కు దొరికేది. నిల్వలు చేసుకొని ట్రాక్టర్లు, లారీల్లో అక్రమ రవాణా చేసేవారు పెరగడంతో ప్రస్తుతం బండి ఇసుక రూ.500 నుంచి రూ.800 వరకు పలుకుతోంది.



చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రయాణాలకు వెళ్లాలనుకున్నప్పుడు వచ్చే పెద్ద సందేహం ఎక్కడికి వెళ్లాలి? ఇది నిర్ణయించుకున్న తరువాత హాస్టల్స్, హొటల్స్‌లో మీ బసను ముందే బుక్ చేసుకోవడం ద్వారా ఎలాంటి చింతలేని ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు.



# భైరవకోన ఆలయం ప్రకృతి అందాలకు నిలయం

ఎత్తైనకొండలు. ఎటు చూసినా పచ్చదనం. ఒంపులు తిరిగిన వాలు లోయలు, గలగలా పారే జలపాతాలు, వీటికీ తోడు పల్లవుల శిల్పకళా నైపుణ్యం. చరిత్రకు అందని ఎన్నో రహస్యాలతో కూడిన శివాలయం. ఇవన్నీ కలిపి ఒకేచోట ఉండే ప్రాంతమే ప్రకాశం జిల్లాలోని భైరవకోన. ఇన్ని అందాలు ఒకే చోట ఉన్నాయని తెలిస్తే ఎవరికి అయినా అలాంటీ చోట ఒక్కరోజైనా గడపాలని. అలాంటి ప్రదేశంలో విహరించాలనీ అనిపిస్తుంది. అక్కడి అందాలను చూడటానికి రెండు కళ్లూ చాలవంటే అతిశయోక్తి కాదు. భైరవ కోన ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలంలోని అంబవరం కొత్తపల్లి గ్రామానికి 5 కి.మీ. దూరంలో ఉన్న 9వ శతాబ్దానికి చెందిన శైవపుణ్యక్షేత్రం. ఇక్కడ ఒకే కొండలో మలిచిన ఎనిమిది శివాలయాలున్నాయి. వీటిలో ఏడు దేవాలయాలు తూర్పుముఖంగా, ఒక్కటి మాత్రం ఉత్తరముఖంగా చెక్కబడ్డాయి. వీటన్నింటిలోనూ గర్భాలయాలూ, వరండాలూ స్తంభాలూ అన్నీ ఒకే కొండ రాయితోనే మలచగలగడం విశేషం. శివలింగాలను మాత్రమే నల్లరాయి (గ్రానైట్) శిలలను చెక్కి ప్రతిష్ఠించారు. కావలికి పశ్చిమాన సుమారు 123 కిమీ, పామూరు నుండి 35కిమీ చంద్రశేఖరపురం నుండి 23 కిమీ, సీతారాంపురం నుండి 15 కిమీ దూరంలో కొత్తపల్లి కొండలలో భైరవకోన వుంది. ఉదయగిరి, పామూరు, చంద్రశేఖరపురం లనుండి సీతారాంపురంకు లేక అంబవరం కొత్తపల్లి కి బస్సు సౌకర్యంవుంది. సీతారాంపురం నుండి భైరవకోన అంబవరం కొత్తపల్లి మీదుగా ఆటోలు, కారులలో చేరుకోవచ్చు. సమీపం రైలు కేంద్రం 140 కిమీ దూరంలోని ఒంగోలు దాదాపు 1,000 - 1,500 భక్తులు ప్రతిదినం ఈ గుహాలయాలను సందర్శిస్తారు. కార్తీకమాసంలో పౌర్ణమి రోజు 40,000 నుండి 50,000 భక్తులు సందర్శిస్తారు. భైరవకోనలోని మరో విశేషం అందాల జలపాతం. ఎత్తైన కొండలపై ఉన్న లింగాల దొరువు నుంచి ప్రవహించి 200మీటర్ల ఎత్తునుంచి పడుతూ ఇక్కడకు వచ్చే యాత్రికులకు కనువిందు చేస్తోంది.





కళలు



## ఆదివాసీల ఆనంద నృత్యం కొమ్ము-డోలు

గిరిజనుల్లో ప్రత్యేకించి కోయ జాతివారు మాత్రమే కొమ్ము-డోలు నృత్యం ఆడతారు. తలపై గొర్రె గేదె కొమ్ములు తగిలించుకొని మెడల్లో పెద్దడోలు వేసుకుని ఆడే ఈ ఆటకు 'కొమ్ము-డోలు' ఆట అని పేరు సార్థకమైంది. దీని పేరులో 'ఆట' అనే శబ్దం ఉన్నా దీన్ని ఒక నృత్యంగా చెప్పవచ్చు. ఎందుకంటే కోయజాతి స్త్రీలు చిన్నాపెద్దా, ముదుసలి, అనే తారతమ్యం లేకుండా ఒకరి చేతులు ఒకరు పట్టుకొని దండకట్టి 'రేల' అనే పదంతో విన్యాసాలు చేస్తుండగా, మగవారు గొన్లు తొడిగి తలపై కొమ్ములు తగిలించుకొని అవి నిలబడేటట్లు తలపాగా చుట్టి వెనుక భాగాన తోకలా వేలాడేటట్లు కడతారు. మెడలో తగిలించుకున్న డోలు చాలా పెద్దదిగా ఉంటుంది. డోలునకు వాడే చర్మం మేక చర్మం. ఒకవైపు పుల్లతోను మరొకవైపు చేతితోను ఈ వాద్యాన్ని వాయిస్తారు. ఇలా గెంతుతూ వాయిస్తూ ఉంటే ఆ వాద్యానికి అనుగుణంగా లయబద్ధంగా స్త్రీలు నాట్యం చేస్తారు.



## కొండపల్లి బొమ్మల తయారీ కోసం..

కొండపల్లి బొమ్మలు పర్యావరణ అనుకూలమైనవి, భిన్నంగా ఉంటాయి. 'తెల్ల పోనికి' అని పిలువబడే సాఫ్ట్‌వుడ్‌తో తయారు చేయబడిన కొండపల్లి బొమ్మలు వాటి సృష్టిలో రంపపు పొట్టు, చింతపండు గింజల పొడి, ఎనామిల్ చిగుళ్ళు, వాటర్‌కలర్‌లను ఉపయోగిస్తారు. చెక్క నుండి బొమ్మను చెక్కినప్పుడు, అది చింతపండు, చెక్క రంపపు పొట్టుతో చేసిన పేస్ట్‌తో మరింత ఆకృతిలో ఉంటుంది. మొత్తం ప్రక్రియ తర్వాత, బొమ్మపై 'సుద్ద' (తెల్లని సున్నం) పూయాలి, ఆ తర్వాత, అది ఆరబెట్టడానికి ఒకటి లేదా రెండు రోజులు పడుతుంది. బొమ్మల తయారీకి కలప మొదట ఆరిపోవడానికి కనీసం 2 నెలలు పడుతుందట. ఇది అంత ఈజీ కాదు. వాతావరణం అనుకూలించాలి. పొడి వాతావరణం కూడా కావాలి. తర్వాత సొంతంగా బొమ్మలు డిజైన్ చేసి చేతితో తయారు చేసి, వైట్‌వాషింగ్, పాలిషింగ్ చేసి పెయింటర్లకు అందజేస్తారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

న్యాయ వ్యవస్థపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదు. తాను స్పందించకపోతే విధుల నిర్వహణలో విఫలమై ఉండేవాడిని.
-జగదీప్ ధన్‌ఖడ్, రాజ్యసభ చైర్మన్





# సహకార ఎన్నికల్లో నందిగ్రామ్‌లో ఉద్రిక్తత: బిజేపీ, టిఎంసిల ఘర్షణ

సహకార సంఘ ఎన్నికల సందర్భంగా నందిగ్రామ్‌లో తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య జరిగిన ఘర్షణలో పది మంది గాయపడ్డారు. ప్రతిపక్ష నేత సువేందు అధికారి సొంత నియోజకవర్గం నందిగ్రామ్‌లో బీజేపీని ఓడించి తృణమూల్ మొత్తం 12 స్థానాలను గెలుచుకుంది. ఓటర్లకు బెదిరింపు. సహకార ఎన్నికల్లో 'బయటి వ్యక్తుల' ప్రమేయంపై ఇరుపక్షాలు ఘర్షణ పడ్డాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి నందిగ్రామ్ పోలీసులు సమీపంలోని పోలీసు స్టేషన్ల నుంచి పోలీసు బలగాలను రప్పించారు. నందిగ్రామ్‌లోని వెటూరియా కోఆపరేటివ్ సొసైటీలో మొత్తం 12 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. తృణమూల్ ఒక సీటును ఏకగ్రీవంగా గెలుచుకుంది. మిగిలిన 11 స్థానాలకు శుక్రవారం ఎన్నికలు జరిగాయి. తృణమూల్, బీజేపీ మధ్యే ప్రధాన పోరు నెలకొంది. ఉదయం 11 గంటలకు చెలరేగిన ఘర్షణల్లో తృణమూల్ మద్దతుదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని తమ్లుక్ జిల్లా ఆసుపత్రిలో చేర్చారు. నందిగ్రామ్-టు బ్లాక్ టీఎంసీ అధ్యక్షుడు అరుణాభ్ భుయిన్యా మాట్లాడుతూ, 'మా మద్దతుదారులను ఓటింగ్ చేయకుండా నిరోధించడానికి బీజేపీ బయటి వ్యక్తులను సేకరించింది. ఎనిమిది మంది తృణమూల్ కార్యకర్తలు గాయపడ్డారు. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని' చెప్పారు. బీజేపీ నేత మేఘనాథ్‌పాల్‌ని ప్రశ్నించగా, 'మేం అడ్డంకి కాదు. ఓటింగ్‌ను అడ్డుకోవడమే కాకుండా మా కార్యకర్తలను కొట్టి, రిగ్గింగ్ చేసి ఎన్నికల్లో గెలిచా'రని చెప్పారు.

విషాదం

## అయ్యప్ప భక్తుల వాహనం బోల్తా: 8 మంది మృతి

కేరళలోని ఇడుక్కిలోని కుమిలి-కంబం రోడ్డులో కోకా వద్ద వాహనం బోల్తా పడి ఎనిమిది మంది శబరిమల యాత్రికులు మరణించారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. వాహనంలో చిన్నారి సహా మొత్తం తొమ్మిది మంది ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులు తమిళనాడుకు చెందిన వారుగా భావిస్తున్నారు.



చేయూత

## హర్యానాలో క్యాన్సర్ రోగులకు పింఛన్

స్టేజ్ త్రి, ఫోర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు నెలకు రూ. 2,500 పెన్షన్ అందించాలని హర్యానా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రం ప్రత్యేకంగా రూ. 68.42 కోట్లు బడ్జెట్ కేటాయించింది. క్యాన్సర్ రోగులకు నెలవారీ పింఛన్లు మంజూరు చేస్తామని సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ గతంలోనే ప్రకటన చేశారు.



కఠినం

## మత మార్పిడి నిరోధక బిల్లు ఓకే

మత మార్పిడి నిరోధక బిల్లుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. రాష్ట్ర గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) గుర్మిత్ సింగ్ నవంబర్‌లో ఉత్తరాఖండ్ శాసనసభ ఆమోదించిన సవరణ బిల్లును గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) గుర్మిత్ సింగ్ ఆమోదించారు. బిల్లు 2022కి గవర్నర్ ఆమోదం తెలిపిన తర్వాత, రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.

వివాదం

## వేర్పాటువాద నాయకుడు గిలాని ఇల్లు స్వాధీనం



వేర్పాటువాద నాయకుడు సయ్యద్ అలీ షా గిలానీ పేరు మీద నమోదైన ఇంటిని జమ్మూ కశ్మీర్ రాష్ట్ర దర్యాప్తు సంస్థ (ఎస్ఐఏ) శనివారం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఇల్లు బార్జుల్లా ప్రాంతంలో ఉంది. దీన్ని 1990 చివరలో జమాత్-ఎ-ఇస్లామీ (జేఈఎల్) కొనుగోలు చేసిందని చెబుతారు. 2000 సంవత్సరం ప్రారంభం వరకు శ్రీనగర్‌లోని హైదర్‌పోరా ప్రాంతానికి మారినప్పుడు అక్కడ నివసించే జిలానీ పేరు మీద రిజిస్టర్ అయిందని అధికారులు చెప్పారు. గత ఏడాది సెప్టెంబర్‌లో జిలాని మరణించారు. అప్పటి నుంచి ఈ ఇల్లు ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఎస్ఐఏ స్వాధీనం చేసుకుంది.

ప్రమాదం

## కారు ప్రమాదంలో బిజెపి ఎమ్మెల్యే గోరేకు గాయాలు

మహారాష్ట్రకు చెందిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎమ్మెల్యే జయకుమార్ గోరే ప్రయాణిస్తున్న కారు శనివారం వంతెనపై నుంచి కాలువలోకి జారి పడడంతో స్వల్ప గాయాలయ్యాయి. ఆయనతో పాటు ప్రయాణిస్తున్న మరో ముగ్గురు గాయపడ్డారు. స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యువి) అతని స్వస్థలమైన ఫాల్తాన్ సమీపంలో వంతెనపై నుండి కాలువలోకి పడిపోవడంతో మరో ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన మిగతా ముగ్గురిలో శాసనసభ్యుని అంగరక్షకుడు, డ్రైవర్ కూడా ఉన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రపంచం

నేను చాలా గొప్పగా భావిస్తున్నాను. నేను చేయాల్సింది చాలా ఉంది. చాలా మంది వ్యక్తులపై దావా వేయాలి. సీరియల్ కిల్లర్ అని తప్పుగా వర్ణించారు. ప్రస్తుతం ఫ్రాన్స్ వెళ్తున్నాను. - చార్లెస్ శోభరాజ్





LISTEN

అమెరికాలో మంచు తుపాను బీభత్సం సృష్టిస్తోంది. చలుగాలులకు ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోయాయి. ఎంతగా అంటే మరిగే నీరు వెంటనే గడ్డకట్టిపోతోందంటే అక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు

# గజగజ వణుకుతున్న అమెరికా మంచు తుఫాను బీభత్సం

ఎన్ని ఆయుధాలు, అణ్వాయుధాలున్నా, ప్రపంచంలో అత్యంత ధనికదేశంగా ప్రసిద్ధిగాంచినా ప్రకృతి సహకరించకపోతే మానవుడు చేతులెత్తేయాల్సిందే! ఇప్పుడు అమెరికాను ప్రకృతి వణికిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా అమెరికాను మంచు తుపాను బీభత్సం సృష్టిస్తోంది. చలిగాలుల వల్ల ఉష్ణోగ్రతలు పడిపోయాయి. వేడిచేసిన నీళ్లు కూడా గడ్డకడుతున్నాయి. అమెరికా జాతీయ వాతావరణ సర్వీస్ అందించిన వివరాల ప్రకారం దాదాపు 200 మిలియన్ల మంది చలిగాలుల ప్రభావాన్ని తట్టుకోలేక గజగజ వణుకుతున్నారు. సెలవుల సీజన్‌లో శీతాకాలపు తుపానుతో పోరాడాల్సిన నేపథ్యం ఏర్పడడంతో వేలాది విమానాల రద్దుకు దారితీసింది. హైవేపై ఇరుక్కుపోయిన కార్లలోని వారు చలికి తట్టుకోలేరనే అభిప్రాయంతో కార్లలో చిక్కుకుపోయిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పొరుగున ఉన్న కెంటుకీలో, కనీసం ముగ్గురు వ్యక్తులు మరణించగా వారిలో ఇద్దరు కారు ప్రమాదాల్లోను, మరొకరు చలికి తట్టుకోలేక మృతిచెందారు. ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని, ఎటువంటి పరిస్థితుల్లోను బయటకు రావద్దని కెంటుకీ గవర్నర్ ఆండీ బెషీర్ ట్విట్టర్‌లో విజ్ఞప్తి చేశారు. వేలాది ఇళ్లు కూడా కరెంటు లేకుండా ఉన్నాయని ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉందని, ఎవరైనా బయటికి వెళితే నిమిషాల వ్యవధిలోనే చలికి గురయ్యే ప్రమాదం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి దేశంలోని దక్షిణ, తూర్పు ప్రాంతాల్లో దాదాపు 1.4 మిలియన్ల మంది ప్రజలు కరెంటు లేదు. జార్జియా రాజధాని నగరం అట్లాంటా సహా జార్జియాలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. మైనస్ డిగ్రీల చలిలో గజగజ వణుకుతున్నారు. కాన్సాస్‌లో ముగ్గురు వ్యక్తులు రోడ్డు ప్రమాదాల్లో మరణించారని రాష్ట్ర హైవే పెట్రోలింగ్ తెలిపింది. దక్షిణ డకోటాలో ప్రధాన ఉత్తర 1-90 హైవే మూసివేశారు.

ఆరుదైన

## భారత సంతతికి చెందిన వ్యక్తికి అత్యున్నత పదవి

భారతీయ-అమెరికన్ లాయర్ దౌత్యవేత్త రిచ్ వర్మను అమెరికా విదేశాంగ శాఖలో అత్యున్నత దౌత్య స్థానానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నామినేట్ చేశారు. అమెరికా సెనేట్ ధ్రువీకరిస్తే ఆయన మేనేజ్‌మెంట్ అండ్ రిసోర్సెస్‌కు డిప్యూటీ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌గా వ్యవహరిస్తారు.



## వృద్ధాశ్రమంలో అగ్నికి 20 మంది ఆహుతి

సైబీరియాలోని కెమెరోవో నగరంలో వృద్ధుల శరణాలయంలో మంటలు చెలరేగడంతో కనీసం 20 మంది మరణించారు. మంటలు ఆర్పే సమయంలో భవనంలోని రెండో అంతస్తు మొత్తం దగ్ధమైంది. రష్యాలోని అనేక నర్సింగ్ హోమ్‌లు రిజిస్ట్రేషన్ లేకుండానే పనిచేస్తున్నాయని, వాటిని ప్రైవేట్ ఆస్తిగా పరిగణిస్తున్నందున తనిఖీ చేయలేమని అధికారులు తెలిపారు.

## పాక్ పంజాబ్ సీఎంకు ఊరట, పున: నియామకం

పంజాబ్ గవర్నర్ ఉత్తర్వును కొట్టివేసిన అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ముఖ్యమంత్రిగా చౌదరి పర్వేజ్ ఇలాహిని తిరిగి నియమించింది. ఆయన ప్రావిన్షియల్ అసెంబ్లీని రద్దు చేయనని హామీ ఇచ్చారు. తనను పదవి నుంచి తొలగిస్తూ గవర్నర్ బలిఘర్ రహ్మాన్ ఉత్తర్వులను పంజాబ్ ముఖ్యమంత్రి చౌదరి పర్వేజ్ ఇలాహి లాహోర్ హైకోర్టులో సవాల్ చేశారు.



ఫ్రాంక్ బైనిమరామ 16 ఏళ్ల అధికారానికి ముగింపు పలుకుతూ ఫిజీ ప్రధానమంత్రిగా మాజీ సైనిక దళాల అధిపతి సితివేణి రబుకా శనివారం ఎన్నికయ్యారు. ఫిజీ సోషల్ డెమోక్రటిక్ లిబరల్ పార్టీ రబుకాస్ పీపుల్స్ అలయన్స్, నేషనల్ ఫెడరేషన్ పార్టీతో కలిసి సంకీర్ణాన్ని ఏర్పాటు చేయడానికి ఓటు వేసింది.

హమ్మయ్య

## భారత్ వృద్ధి రేటు ఆశాజనకం: ఐఎంఎఫ్

ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరంలో వరుసగా 6.8 శాతం, 6.1 శాతం వృద్ధి రేటు సాధించే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థికంరంగ ఒడిదుడుకుల మధ్య భారత్ ఆశాజనక దిశలో పయనిస్తోందని ఐఎంఎఫ్ ప్రశంసించింది. వార్షిక సంప్రదింపుల నివేదికను ఐఎంఎఫ్ విడుదల చేసింది. "ఈ ఆర్థిక సంవత్సరంలో భారత్ ఆర్థిక వ్యవస్థ చాలా బలంగా వృద్ధి చెందిందని ఇండియా మిషన్ చీఫ్ చౌయిరీ నాడా చెప్పారు..

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఇంట్లో కూర్చొని ఏ పనీపాటా లేకుండా కామెంట్ చేసేవాళ్లని నేను పట్టించుకోను. ట్రోల్స్ గురించి నేను అస్సలు బాధపడటం లేదు. వాళ్లు నాలా ఉండలేరు కాబట్టే అవహేళన చేస్తున్నారు.

– మంచు లక్ష్మి, నటి



**28** 'సలార్' సినిమాను వచ్చే ఏడాది సెప్టెంబర్ 28న రిలీజ్ చేయనున్నట్లు నిర్మాత విజయ్ కిరంగదూర్ వెల్లడించాడు.



## కంటతడి పెట్టించేలా బట్టర్‌ఫ్లై సినిమాలోని 'అమ్మ' వీడియో సాంగ్

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం బట్టర్ ఫ్లై. మిస్టరీ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతుండగా ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేలా సాగుతుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి అమ్మ అంటూ సాగే ఎమోషనల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. అనుపమ కిడ్నాప్‌నకు గురైన తన పిల్లలను ఆచూకీ వెతికే క్రమంలో భావోద్వేగపూరితంగా సాగుతున్న ఈ పాట అందరినీ కంటతడి పెట్టించేలా ఉంది. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను కేఎస్ చిత్ర, రాహుల్ సిప్లిగంజ్, అనుపమ పరమేశ్వరన్ పాడారు. బట్టర్ ఫ్లై చిత్రం డిసెంబర్ 29న డిస్నీహాట్‌స్టార్ ఓటీటీ ప్లాట్‌ఫాంలో విడుదల కానుంది.



## ఆశ్రునయనాల మధ్య కైకాల అంత్యక్రియలు

సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ అంత్యక్రియలు ముగిసాయి. ఫిలింనగర్‌లోని కైకాల నివాసం నుండి మహాప్రస్థానం వరకు ఆయన పార్థీవ దేహానికి అంతిమయాత్ర నిర్వహించి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. కైకాల పెద్ద కొడుకు రామారావు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. గొప్ప నటుడిని కడసారి చూసేందుకు సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కైకాల కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి టి20 మ్యాచ్ జనవరి 3న జరగనుంది.



## ఐపీఎల్ వేలంలో ఆల్‌రౌండర్లకు కాసుల పంట

ఐపీఎల్ 2023 వేలంలో ఆల్‌రౌండర్లకు మ్యాచ్ విన్నర్లు అయిన ఆల్‌రౌండర్లను దక్కించుకునేందుకు ఫ్రాంఛైజీలు కోట్లు కుమ్మరించాయి. అత్యధిక ధర పలికిన టాప్ 3లో అందరూ ఆల్‌రౌండర్లే కావడం విశేషం. సామ్ కరన్‌ను పంజాబ్ కింగ్స్ రూ.18.50 కోట్లకు సొంతం చేసుకుంది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను ముంబై ఇండియన్స్ రూ.17.50 కోట్లకు దక్కించుకుంది. బెన్‌స్టోక్స్ రూ.16.25 కోట్లకు చెన్నై కొనుగోలు చేసింది. వెస్టిండీస్ ఆటగాడు జేసన్ హెల్డర్ రూ.5.75 కోట్లకు అమ్ముడుపోయాడు.

### రేపటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా x సౌతాఫ్రికా
(2వ టెస్ట్ మ్యాచ్ – ఉ.7.20 నుంచి)

# నెరవేరిన గుంటూరు కుర్రాడి కల రషీద్‌ను కొనుగోలు చేసిన చెన్నై

ఐపీఎల్ వేలంలో ఆంధ్రప్రదేశ్ యువ క్రికెటర్ షేక్ రషీద్‌ను చెన్నై సూపర్ కింగ్స్ కొనుగోలు చేసింది. రూ.20 లక్షల ప్రాథమిక ధరకు అతణ్ని సొంతం చేసుకుంది. 2022 అండర్-19 వరల్డ్‌కప్ గెలిచిన భారత జట్టుకు రషీద్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. గత ఏడాదే ఐపీఎల్‌లోకి రషీద్ అడుగుపెడతాడని భావించగా కుదర్లేదు. కానీ ఈసారి మాత్రం ధోనీ సేన అతణ్ని కొనుగోలు చేసింది. 8 నెలల క్రితం షేక్ రషీద్ మాట్లాడుతూ మహేంద్ర సింగ్ ధోనీతో డ్రెస్సింగ్ రూం పంచుకోవడం తన కల అని చెప్పాడు. తాజాగా సీఎస్కేకు ఎంపిక కావడం ద్వారా రషీద్ తన కలను నెరవేర్చుకోబోతున్నాడు. గుంటూరుకు చెందిన రషీద్‌కు చిన్నతనం నుంచే క్రికెట్ అంటే ఇష్టం. 9 ఏళ్ల వయసులోనే అండర్-14 క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చిన రషీద్ 2022 అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్లో హాఫ్ సెంచరీ చేశాడు. ఆ టోర్నీలో రషీద్ 201 రన్స్ చేశాడు. ఈ ఏడాది అక్టోబర్‌లో సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీలో ఆంధ్రా తరఫున బరిలోకి దిగిన రషీద్ నాగాలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 27 బంతుల్లో 37 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీలో మూడు మ్యాచ్‌లు ఆడిన అతడు 56 రన్స్ చేశాడు. 2022 విజయ్ హజారే ట్రోఫీలోనూ ఆడినప్పటికీ ఆకట్టుకోలేకపోయాడు. షేక్ రషీద్ 2004, సెప్టెంబర్ 24న జన్మించాడు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ 2022లో రాయలసీమ కింగ్స్ తరఫున బరిలోకి దిగిన రషీద్ ఐదు ఇన్నింగ్స్‌ల్లోనూ 159 రన్స్ చేశాడు.



చైతన్యరథం






> అమరావతికి 29 వేలమంది రైతులు 33వేల ఎకరాలు ఇచ్చారు. రాజధాని నిర్మాణం జరిగితే రాష్ట్రం బాగుపడుతుందని భూములు ఇచ్చారు. ఈ ఉన్మాది ముఖ్యమంత్రి వారందరినీ సర్వనాశనం చేశారు. ఆడవారిని హింసించి దారుణంగా వ్యవహరించారు.

# పార్టీ పతాకంలోనే నాగలి వుంది: చంద్రబాబు

వ్యవసాయం, రైతులకు ప్రాధాన్యత ఇచ్చినందునే జండాలో నాగలి గుర్తును పెట్టినట్టు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. బొబ్బిలిలో శనివారం జరిగిన ఇదేం ఖర్మ మన రైతులకు కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. ఎన్టీఆర్, తానూ నిత్యం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఏమిటి? వాటిని ఏవిధంగా పరిష్కరించాలి అనే విషయమే ఆలోచించేవారమని చెప్పారు. తాము రాజకీయాలలోకి రాకముందు వ్యవసాయదారులమే నన్నారు. వ్యవసాయం గురించి ఏమాత్రం అవగాహన లేని జగన్ కారణంగా రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు బాగుంటేనే గ్రామసీమలు సుభిక్షంగా ఉంటాయన్నారు. అందుకే తెలుగుదేశం హయాంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు వివరించారు.





## రైతులపై వలంటీర్ల పెత్తనమా? చంద్రబాబు

రైతులపై వలంటీర్లు పెత్తనం చేయటమేమిటని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. ఇది సహించరాని విషయమన్నారు. ఇదేం ఖర్మ మన రైతులకు కార్యక్రమంలో భాగంగా బొబ్బిలిలో శనివారం జరిగిన రైతు సదస్సులో చంద్రబాబు పాల్గొన్నారు. సదస్సుకు ఉత్తరాంధ్రలోని వివిధ ప్రాంతాలనుంచి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వివిధ పంటలు సాగుచేసే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రబాబుకు విన్నవించారు. వాటన్నింటినీ చంద్రబాబు స్వయంగా నోట్ చేసుకున్నారు. చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆర్బికేల వల్ల రైతులకు ఏమాత్రం ప్రయోజనం చేకూరటంలేదని విమర్శించారు. టిడిపి హయాంలో ఎన్టీఆర్ సింగిల్ విండో విధానం ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తుచేసుకోవాలన్నారు. ఇంతకు ముందు ప్రభుత్వాలు మారి, కొత్తగా ముఖ్యమంత్రులు వచ్చినా వ్యవస్థలను నాశనం చేయలేదని, వాటిని మెరుగు పరిచారని చెప్పారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి వ్యవస్థలు అన్నింటినీ నాశనం చేశారన్నారు. రైతాంగానికి న్యాయం చేసే విధంగా వ్యవస్థలు వుండాలని చెప్పారు. గతంలో ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు వచ్చినప్పుడు డ్వాక్రా సంఘాలను కల్లాల వద్దకే పంపించి సేకరణ జరిపినట్టు తెలిపారు.

## సంక్షిప్తం

### ఫొటో పిచ్చి

రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫొటో పెట్టడం ఏమిటని చంద్రబాబు ప్రశ్నించారు. వారి తాత ముత్తాతలు ఇచ్చిన భూములపై జగన్ పెత్తనం ఏమిటన్నారు. వాటిని జగన్ తాతేమైనా ఇచ్చాడా అన్నారు.

### సైకో

జగన్ క్రూరుడు, సైకో అని చంద్రబాబు విమర్శించారు. ఆ సైకో బొమ్మను రోజూ చూడాలా అని ఆయన ప్రశ్నించారు. అందుకే సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ఆయన అభిలషించారు.

### పంపుసెట్లు

విజయనగరం జిల్లాలో పది అడుగుల్లోనే నీళ్లు ఉంటాయని చంద్రబాబు చెప్పారు. అయినా ఆశించిన స్థాయిలో పంపుసెట్లు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ జిల్లాలో ఎక్కువగా పంపుసెట్ల ఏర్పాటు చేయాలన్నారు.

## సింగిల్ విండో

ఎన్టీఆర్, నేనూ ఆర్బికేలపై కసరత్తు చేశాం. రైతులకు ఏవిధంగా గిట్టుబాటు ధర కల్పించాలి? వ్యవసాయాన్ని లాభసాటిగా ఎలా మార్చాలి? ఏయే పంటలు వేయాలి? పంట మార్పిడి ఏ విధంగా చేయాలి అని ఆలోచించినట్టు చంద్రబాబునాయుడు వివరించారు. ఆ క్రమంలోనే ఎన్టీ రామారావు సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు.



LISTEN

బొబ్బిలిలో టీడీపీ ఇన్‌ఛార్జి బేబినాయన సహకారంతో నిర్వహిస్తున్న 'అన్న' క్యాంటీన్‌ను సందర్శించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

వేడుక

## చంద్రబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు



ప్రేమ, కరుణ, సేవలతో కూడిన శాంతియుత జీవన మార్గాన్ని ప్రపంచానికి అందించిన ఏసుక్రీస్తు జన్మదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్న క్రీస్తు ఆరాధకులందరికీ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ అన్నది మానవ లక్షణం అని, సాటి మనిషి పట్ల ప్రేమను, కనికరాన్ని కలిగి ఉండాలని క్రీస్తు మనకు బోధించారని చెప్పారు.

ఇరిగేషన్

## ఉత్తరాంధ్రలో సాగునీటికి ప్రాధాన్యత

తెలుగుదేశం హయంలో ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.1,550 కోట్లు కేటాయించినట్టు చంద్రబాబు తెలిపారు. వైసిపి హయంలో నాలుగేళ్లలో కనీసం రూ.400 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. టిడిపి హయంలో తోటపల్లి, వెంగళరావు ప్రాజెక్టులను పూర్తి చేసినట్లు చెప్పారు. వేదవతి, జంఝావతి, మద్దివలస, వంశధార, నాగవళి అనుసంధానానికి రూపకల్పన చేసినట్లు వివరించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/







# టిడిపి హయాంలో రైతులకు స్వర్ణయుగం

రాష్ట్రంలో 2014 నుంచి 19 మధ్యకాలం రైతులకు స్వర్ణయుగంగా వున్నదని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆ సమయంలో రాష్ట్రంలో 11 శాతం వృద్ధి రేటు సాధించినట్టు చెప్పారు. స్వాతంత్ర్యానంతరం అంత వృద్ధి రేటు ఎన్నడూ లేదన్నారు. బొబ్బిలిలో శనివారం జరిగిన ఇదేం ఖర్మ మన రైతులకు కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. రైతుల తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు రైతు బజార్లు పెట్టినట్టు చెప్పారు. సరకు రవాణా కోసం నాలుగు చక్రాల వాహనాలను అందుబాటులో ఉంచామన్నారు. వారి, చెరకు, పత్తి, మొక్కజొన్న, ఆయిల్ పామ్ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించినట్లు చంద్రబాబు వివరించారు. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీయేనని చెప్పారు. మైక్రో, ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్, యంత్ర పరికరాలను 90 శాతం సబ్సిడీ ఇచ్చినట్టు వివరించారు. అప్పట్లో సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేసుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన వారికి నూరుశాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జీరో బడ్జెట్ నాచురల్ ఫార్మింగ్‌కు ప్రోత్సాహం కల్పించటంతో పాటు రైతులకు క్రమం తప్పకుండా భూసార పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. ఎరువులు, పురుగుమందుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూసామన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ అప్పులు, వేధింపులు మిగిలాయని చెప్పారు. ప్రతి రైతు కుటుంబంపై రూ.2.45 లక్షల అప్పు వున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లోనే వెల్లడించిందన్నారు.















# విజయనగరంలో జనసునామీ

- సిఎం సిఎం అంటూ నినాదాలు
- ప్రతిధ్వనించిన గజపతుల కోట
- ఎటుచూసినా మహిళలు, యువతే

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు విజయనగరంలో జన నీరాజనం లభించింది. మహిళలు. యువకులు పెద్ద సంఖ్యలో హాజరై సిఎం సిఎం అంటూ పెద్దపెట్టున చేసిన నినాదాలతో విజయనగరం కోట పరిసరాలన్నీ ప్రతిధ్వనించించాయి. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్రలో మూడు రోజుల పర్యటన శనివారం రాత్రి వరకు కొనసాగింది. ముగింపుగా విజయనగరంలో జరిగిన సభ జనసునామీని తలపించింది. బొబ్బిలిలో బయలుదేరినప్పటి నుంచి విజయనగరం చేరుకునే వరకూ ప్రతి గ్రామంలోనూ చంద్రబాబుకు అఖండ స్వాగతం లభించింది. చంద్రబాబు తన ప్రసంగంలో వైసీపీ నాయకులపై నిప్పులు కురిపించారు.











